

ప్రజా న్యూస్

నెట్‌వర్క్

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. | తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 163,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,గురువారం , తేదీ :15-10-2026

టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు.. రూ.130 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ



టీడీడీ కల్తీ నెయ్యి కేసులో ఈడీ కీలక నిర్ణయం తీసుకుంది.

దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలేబాబా, శ్రీ వైష్ణవి డెయిరీ సంస్థలకు చెందిన రూ.130 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది.

అమరావతి, అక్టోబర్ 14: తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేవస్థానానికి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన బోలేబాబా, వైష్ణవి డెయిరీ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. టీటీడీకి రూ.234.5 కోట్ల విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో భోలే బాబా, శ్రీ వైష్ణవి డెయిరీ, సుకృతి ఫుడ్స్‌కు చెందిన ఆస్తుల అటాచ్ చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. ఈ సంస్థలు టెండర్లలో పాల్గొన్న ఫ్రంట్ డెయిరీల ద్వారా టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు గుర్తించామని ఈడీ వెల్లడించింది. నకిలీ కొనుగోళ్లు, అమ్మకాలతో లావాదేవీలను నిజమైనవిగా మిగతా..2లో

మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ



ఈ లెక్కలపై ఎలాంటి చర్చకైనా, సవాల్‌కైనా సిద్ధం

రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు

జిల్లా వనరుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు

అచ్చంపేటను ప్రధాన జంక్షన్‌గా తీర్చిదిద్దుతాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అచ్చంపేట, : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందని కుటుంబం లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,64,431 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడించారు. ఈ లెక్కలపై ఎవరితోనైనా చర్చించేందుకు, ఎలాంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. మిగతా..2లో

యాసంగిలో వరి సాగు

విస్తీర్ణం తగ్గే అవకాశం



2

- రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్, అక్టోబర్14: రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

తెలంగాణను చేస్తామన్న సీఎం

రాష్ట్రాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడి
- హైదరాబాద్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్..
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య



హైదరాబాద్: 2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈరోజు 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు. ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... మిగతా..2లో

పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్

నిర్మాణానికి శంకుస్థాపన

పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానం చూస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. మిగతా..2లో

చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే స్థిరంగా ఉండాలి



2

- సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు.
- రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

ఢిల్లీ : భారత్- చైనా మధ్య సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే 'వాస్తవాధీన రేఖ' వెంబడి పరిస్థితి స్థిరంగా ఉండాలని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.

నిరసనల రోజు రైళ్లు ఆపలేదు..

సుప్రీంకోర్టుకు తెలిపిన ఢిల్లీ మెట్రో

- మొత్తం 303 స్టేషన్లలో 57 మాత్రమే మూసివేసినట్లు వెల్లడి
- షెడ్యూల్ ప్రకారం 4,157 ట్రిప్పులు నడిపినట్లు స్పష్టం
- సేవల కోత వల్ల కాదని, నిరసనల కారణంగానే ప్రయాణికులు తగ్గారని వివరణ
- 85 శాతం నెట్‌వర్క్ యథావిధిగా పనిచేసిందని వెల్లడి



ఢిల్లీ : ప్రతిపక్షాలు, కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనల నేపథ్యంలో అక్టోబర్ 10న రైళ్ల సేవలను రద్దు చేయలేదని, ఎలాంటి సేవలల్లో ఎలాంటి కోత విధించలేదని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) స్పష్టం చేసింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేసినప్పటికీ, మెట్రో కార్యకలాపాల పరిమాణంలో ఎలాంటి తగ్గింపు లేదని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వివరించింది. ఎన్డీటీవీకి లభించిన ఈ రిప్లై కాపీ ప్రకారం, అక్టోబర్ 10న స్టాండర్డ్ శనివారం షెడ్యూల్ ప్రకారమే 271 రైళ్లను సేవల్లోకి ప్రవేశపెట్టామని డీఎంఆర్‌సీ తెలిపింది. నెట్‌వర్క్ అంతటా పూర్తిస్థాయిలో మిగతా..2లో

దేశ సాంస్కృతిక వారసత్వానికి

అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

- అక్టోబర్ 14 నుంచి 16 వరకు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్
- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఢిల్లీ : భారతదేశ సంగీతం, నృత్యం, సినిమాలు, వంటకాలు దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలతో అనుసంధానిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీటి వల్ల దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోందని కొనియాడారు. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు 'జ్ఞాన్ భారతం' కార్యక్రమం ద్వారా భారత పురాతన తాళపత్రాల వారసత్వాన్ని కూడా ప్రభుత్వం పరిరక్షిస్తోందని ఆయన తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16 వరకు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?



2

- కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కల్యాణ్
- విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు
- జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్
- విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుతున్నట్లు సమాచారం
- కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు

2,721 ఉపాధ్యాయ పోస్టులతో

నోటిఫికేషన్ విడుదల నారా లోకేశ్

- ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.
- 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.
- 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్



అమరావతి : ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష : దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్ వెల్లడించారు. డీఎస్సీ సిలబస్‌ను ఇప్పటికే "వ్2ంం౨ఆఖజూఎటంం.అఆ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని నవంబర్ 3 లోగా మిగతా..2లో

జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం

రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయం

- జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.
- సీబీఐ కేసులతోపాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది.
- రోజువారీ విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది.
- జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం



అమరావతి : వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయించింది. సీబీఐ కేసులతో పాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది. మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయించింది. సీబీఐ కేసులతో పాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. జగన్ సహా 70 మంది నిందితుల కేసుల విచారణపై కోర్టు దృష్టి సారించింది. జగన్‌పై కేసు 2004-2009 మధ్య, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల నారా లోకేశ్

పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం : ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను చేస్తామన్న సీఎం

అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఐటీ, సేవల కోసం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ', ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగం కోసం 'పెరీ-అర్బన్ రీజియన్ ఎకానమీ' మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ' జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు 400 ఏళ్ల కాస్మోపాలిటన్ సంస్కృతిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. యువత, మహిళలు పారిశ్రామిక రంగంలోకి ఎక్కువగా రావాలని పిలుపునిచ్చారు. సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుండగా, ప్రారంభోత్సవంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ప్రధాన మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. విదేశాల నుంచి పురాతన కళాఖండాలను తిరిగి భారత్‌కు తీసుకువచ్చే ప్రయత్నాలు కొత్త ఊపును అందుకున్నాయని తెలిపారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోందని మోదీ చెప్పారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన దాని నాగరికతా వారసత్వం అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఈ సదస్సును కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని 'ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్' నిర్వహిస్తోంది. ప్రపంచంతో భారతదేశానికి ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. దీనికి వివిధ దేశాల ప్రతినిధులు, రాయబారులు, పండితులు హాజరవుతున్నారు. అలాగే, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో అప్పటి కలకత్తాలో 1926 అక్టోబర్ 14న భారతీయ పండితుల బృందం స్థాపించిన 'గ్రేటర్ ఇండియా సొసైటీ' (బృహత్తర భారత్ పరిషత్) శతజయంతి ఉత్సవాలకు కూడా ఇది వేదికైందని పేర్కొంది.

నిరసనల రోజు రైళ్లు ఆపలేదు.. సుప్రీంకోర్టుకు తెలిపిన ఢిల్లీ మెట్రో

4,157 ట్రిప్పులు నడిపామని పేర్కొంది. మొత్తం 303 స్టేషన్లకు గాను, కేవలం 57 స్టేషన్లలో మాత్రమే ప్రయాణికుల ప్రవేశ, నిష్క్రమణలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వివరించింది. అంటే, 85 శాతం నెట్‌వర్క్ యథావిధిగా పనిచేసిందని స్పష్టం చేసింది. పరిమిత స్టేషన్లలోనే ఆంక్షలు విధించామని, ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు మూసివేసిన స్టేషన్ సమీపంలో ఇతర స్టేషన్లు తెరిచే ఉన్నాయని డీఎంఆర్‌సీ చైర్‌పర్సన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 45 ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో 14 స్టేషన్లలో సేవలు నిరంతరాయంగా కొనసాగాయని తెలిపారు. కోర్టు జోక్యం తర్వాత ప్రభావిత స్టేషన్ల సంఖ్యను పునఃసమీక్షించి తగ్గించినట్లు కూడా పేర్కొన్నారు. అక్టోబర్ 10న కేవలం 32 లక్షల మంది మాత్రమే మెట్రోలో ప్రయాణించారని, సాధారణంగా ప్రభుత్వ సెలవుదినమైన రెండో శనివారం నాడు ప్రయాణికుల సంఖ్య దాదాపు 58 లక్షలుగా ఉంటుందని డీఎంఆర్‌సీ తెలిపింది. నిరసనల కారణంగానే చాలా మంది ప్రయాణాలు మానుకున్నారని, అందుకే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అభిప్రాయపడింది.

టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు.. రూ.130 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ

చూపించినట్లు గుర్తించామని తెలిపింది. బ్యాంకు లావాదేవీల ద్వారా చెల్లింపులు చేసి, హవాలా మార్గంలో నగదు వెనక్కి మళ్లించారని భావిస్తోన్నట్లు అధికారులు తెలిపారు. సంస్థల ప్రమోటర్లు వివిన్ జైన్, కైలాష్ చంద్ర మంగ్లా, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

వృత్తివిద్యా కళాశాలలు పుట్టుకొచ్చాయి.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు విస్తరించడంతో సామాజిక శాస్త్రాల బోధకులకు విస్తృత అవకాశాలు లభించాయి. అంతేకాకుండా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాసేవల విస్తరణతో సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ పెరుగుతూ వచ్చింది. ఇంకోవైపు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రీసెర్చ్ వంటి సంస్థల స్థాపన, సామాజిక పరిశోధనలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇవన్నీ కీలకంగా మారడంతో సామాజిక శాస్త్రాలకు మంచి ప్రాధాన్యం లభించింది. దేశంలో 1990 దశకంలో వచ్చిన ఆర్థిక సంస్కరణల మూలాన ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఏర్పడింది. పారిశ్రామికీకరణ, ఐటీ రంగం విస్తరణతో ఇంజినీరింగ్, సాంకేతిక నిపుణుల అవసరం పెరిగింది. దాంతో పెద్దసంఖ్యలో ఇంజినీరింగ్, అదే సమయంలో 'అవకాశాలు, సంపాదన కోసం చదువు' అనే ధోరణి ప్రబలడంతో సామాజిక శాస్త్రాలకు మునుపటి విలువ లేకుండా పోయింది. ఆధునికత మనిషికి అపారమైన సంపదనూ భౌతిక సుఖాలనూ అందించింది కానీ... భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో కళలు, సాహిత్యం, సామాజిక శాస్త్రాలకు ఎనలేని మన్నన దక్కేది. విద్యావేత్తలు, మేధావులు, యువత దేశ చరిత్ర, గత వైభవం గురించి లోతుగా తెలుసుకునేవారు. ముఖ్యంగా స్వతంత్ర భారతంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ రంగాలు ఎలా ఉండాలనే చర్చలు జరిగేవి. వెరసి సామాజిక శాస్త్రాల అధ్యయనానికి విశేష ప్రాధాన్యం, గౌరవం ఏర్పడ్డాయి. కానీ, ఇప్పుడవి నామమాత్రమే అయ్యాయి. దాంతో మన చదువులు మానవీయ విలువలకు దూరమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం లభించినప్పటికీ- సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా విదేశాంగ శాఖ, పరిపాలన, పోలీస్, సివిల్ సర్వీసుల్లో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు అందిరావడంతో ఉన్నతవిద్యలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి ప్రాధాన్యం ఏర్పడింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్దేశించిన అంశాల్లో చరిత్ర, రాజకీయశాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్రం, సామాజిక శాస్త్రం, మానవశాస్త్రం వంటి అంశాలను వృత్తివిద్యలను అభ్యసించినవారూ ఆప్షనల్స్‌గా ఎంచుకోవడం పరిపాటిగా మారింది. సమాజంలో అసహనం పెరిగిపోతూ, మానవీయ విలువలు క్షీణిస్తూ వస్తున్నాయి. ఒకప్పుడు నైతికతకు ప్రతీకగా నిలిచిన దేశ రాజకీయ వ్యవస్థ నేడు నేరాలు, బంధుప్రీతి, లంచగొండితనం, అవినీతి, హింస, దిశారాహిత్యం, అసమర్థత, అపారదర్శకత వంటి జాడ్యాలతో కునారిల్లుతోంది. ఇవన్నీ దేశ ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచేవే. ఇలాంటి పరిస్థితుల్లో మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, స్వామి వివేకానంద వంటి మహనీయుల తాత్విక, సామాజిక ఆలోచనలనూ, దార్శనికతను నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరముంది. ఇది సామాజిక శాస్త్రాల అధ్యయనంతోనే సాధ్యమవుతుంది.

జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం - రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయం

మొదటి పేజి తరువాయి

హయాంలో జరిగిన వ్యవహారాలకు సంబంధించింది. జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని దర్యాప్తు సంస్థలు ప్రధానంగా ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి భూములు, గనులు, నీరు, ప్రాజెక్టులు, లైసెన్సులు వంటి లబ్ధి పొందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీలు ప్రతిఫలంగా జగన్‌కు చెందిన కంపెనీల్లో భారీ పెట్టుబడులు పెట్టారని అభియోగాలున్నాయి. 16 నెలలు చంచల్‌గూడ జైలులో : జగతి పబ్లికేషన్స్, సాక్షి పత్రిక, భారతి సిమెంట్స్, జననీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కార్మెల్ ఆసియా హోల్డింగ్స్ సండూర్ పవర్, హెటిరో కంపెనీల్లో షేర్లను వాస్తవ విలువ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పెట్టుబడులు పెట్టారనే ఆరోపణలున్నాయి. ఈ కేసుల్లో 2012 మే 27న జగన్‌ను సీబీఐ అరెస్టు చేయగా 16 నెలలు చంచల్‌గూడ జైలులో ఉన్నారు. తర్వాత షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యారు. 11



ఛార్జిషీట్లు, 120 మందికి పైగా నిందితులు : సీబీఐ మొత్తం 11 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. వాటిలో 120 మందికి పైగా నిందితులు, 861 మంది సాక్షులు ఉన్నారు. ఈడీ కేసులు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఎందుకంటే డిశ్చార్జ్ పిటిషన్లు తేలలేదు. ఇవి తేలితేనే ట్రయల్ మొదలవుతుంది. సీబీఐ అఫిడవిట్ ప్రకారం, ట్రయల్ కోర్టులో 86, హైకోర్టులో 27, సుప్రీంకోర్టులో 12 పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 12 ఏళ్లలో 8 మంది జడ్జిలు బదిలీ అయ్యారు. ప్రతిసారీ విచారణ మళ్లీ మొదటి నుంచి మొదలవుతోంది. అన్ని కేసుల్లోనూ జగన్ నిందితుడు కాబట్టి, అన్ని కేసుల్లో ఒకేసారి వాదనలు వినిపిస్తామని జగన్, విజయసాయి రెడ్డి కోరారు. దీంతో విచారణ మరింత ఆలస్యం అయింది. ఇప్పటివరకు ఏ కేసులోనూ తుది తీర్పు రాలేదు. ఇవన్నీ ఇంకా ఆరోపణల దశలోనే ఉన్నాయి. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. జగన్ సహా 70 మంది నిందితుల కేసుల విచారణపై జడ్× కోర్టు దృష్టి సారించింది. ఈ తరుణంలో సోమవారం నుంచి ఈడీ కేసులనూ సీబీఐ కోర్టు విచారించే అవకాశం ఉంది.

పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని మంత్రి వెల్లడించారు.

మొదటి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి అన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వివరించారు. "గజం రూ. 1 లక్ష నుంచి రూ.5 లక్షలు విలువ చేసే ప్రదేశాల్లో ఆ పేదవాడి కలలు నేరవేర్చాలని క్యూర్ ప్రాంతంలో మొదటి విడతలో లక్ష ఇళ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్లకు చాలా తేడా ఉంది. కాంగ్రెస్ దగ్గర ఇళ్లు ఇవ్వడానికి డబ్బులు ఎక్కడివి అని విమర్శించినా ప్రతి సోమవారం రోజు ఇల్లు కట్టుకున్న ప్రతివారికి డబ్బులు ఇస్తాం. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వమే ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తోంది. ప్లాట్ పేపర్లు బ్యాంక్‌లో పెట్టి రుణం తీసుకొనే అవకాశం కల్పిస్తున్నాం" - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

ఇప్పటివరకు 2.20 లక్షలు ఇళ్ల నిర్మాణాలు పూర్తి

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో



ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు.

తదుపరి విడతలో కొత్త దరఖాస్తుదారులు

ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారికి తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.

జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

మొదటి పేజి తరువాయి

అమరావతి: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రజీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది. విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి



బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.

మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జడ్పీ చైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే స్థిరంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "చైనాకు మేము చెప్పే విషయం ఒకటే 'మీరు ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలను కోరుకున్నా, మిగిలిన సంబంధాలు ముందుకు సాగాలన్నా సరిహద్దు స్థిరంగా ఉండాలి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి అనేది చాలా స్పష్టమైన, సహజమైన విషయం'" అని ఆయన అన్నారు. 2024 నుంచి కూడా వెంబడి పరిస్థితి చాలా వరకు అదుపులోకి వచ్చిందని, ఫలితంగా సంబంధాలు సాధారణ స్థితి వైపు పయనిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో నాలుగన్నర ఏళ్లకు పైగా కొనసాగిన సైనిక ప్రతిష్టంభన కారణంగా దెబ్బతిన్న సంబంధాలను సరిదిద్దడానికి గత కొన్ని నెలలుగా ఇరుపక్షాలు చర్యలు చేపట్టాయి. చివరకు ఇరు దేశాల మధ్య పలు దఫాల చర్చల అనంతరం ప్రతిష్టంభన 2024 చివరలో ముగిసింది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యపై ఏదైనా 'ప్రారంభ దశ ఒప్పందం' కుదిరితే దేశంలో మరిన్ని చైనా పెట్టుబడులను భారత్ అనుమతిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, వివిధ అవకాశాలను పరిశీలిస్తున్నామని జైశంకర్ స్థూలంగా చెప్పారు. "మేము ఇప్పుడు ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం. భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. అయితే, వ్యాపారం చేయడానికి ముందు సరిహద్దు సమస్యను తప్పనిసరిగా పరిష్కరించుకోవాలని మేము పట్టుబట్టడం లేదు. మేము పెద్ద నిబంధనలు లేదా కఠినమైన షరతులు పెట్టడం లేదు. మా అంచనాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం శాంతి, ప్రశాంతతను పాటించడం మాత్రమే కావాలి. సరిహద్దు సమస్య పరిష్కారం తప్ప మరేదానితోనూ ఈ 'ప్రారంభ దశ ఒప్పందాన్ని' నేను ముడిపెట్టను. వ్యాపారం లేదా మార్కెట్ యాక్సెస్ అంశాలకు సంబంధించి మేము అనుసరించే విధానాలు వేరుగా పరిగణిస్తాం."

ఎస్. జైశంకర్, విదేశాంగ మంత్రి

చైనాతో ఉన్న ఆర్థికపరమైన అంశాలపై కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "చైనాతో మాకు చాలా కీలకమైన ఆర్థిక సమస్యలు కూడా ఉన్నాయి. నేడు వాణిజ్య సమతుల్యతను పరిశీలిస్తే, అది పూర్తిగా చైనా వైపే మొగ్గు చూపి ఉంటోంది. ఈ అసమతుల్యత తీవ్రంగా ఒకే వైపునకే ఉంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో అనేక రంగాల్లో మేము విజయవంతంగా వాణిజ్యం సాగిస్తున్నా, చైనాలో మాత్రం మాకు మార్కెట్ ప్రవేశం లభించలేదు. అక్కడ ఆయా రంగాల్లో మా వ్యాపార కార్యకలాపాలు విజయవంతం కాలేదు. మేము వారికి సమానమైన వాణిజ్య అవకాశాలను కల్పించినట్లుగా, చైనాలో మాకు అటువంటి సమాన అవకాశాలు లభించడం లేదని మేము భావిస్తున్నాం." అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2020 నాటి గల్వాన్ లోయ ఘర్షణల గురించి కూడా జైశంకర్ ప్రస్తావించారు. అవి ఇరు దేశాల సంబంధాలపై ఎంత



తీవ్రమైన ఒత్తిడిని కలిగించాయో గుర్తు చేశారు. "1975 నుంచి 2020 వరకు అంటే దాదాపు 45 ఏళ్ల పాటు సరిహద్దులో ఎటువంటి రక్తపాతం జరగలేదు. చివరిసారిగా 1975లో ప్రాణనష్టం జరిగింది. ఆ తర్వాత కాలంలో భారత్- చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి. అనంతరం 2020లో మేము కొవిడ్ లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఉన్నప్పుడు సరిహద్దులో వరుస సమస్యలు తలెత్తాయి. చివరకు అవి ఘర్షణకు దారితీసి ఇరువైపులా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మా దృష్టిలో ఇది 1975 నుంచి కొనసాగుతున్న పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన పరిణామం. సరిహద్దు ప్రాంతాల్లో శాంతికి భంగం కలిగితే అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది," అని జైశంకర్ అన్నారు. శాంతిని పునరుద్ధరించే వరకు తర్వాతి కొన్నేళ్లలో ఆ పరిణామాలు స్పష్టంగా కనిపించాయని జైశంకర్ పేర్కొన్నారు.

మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ

మొదటి పేజి తరువాయి

ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి రూపాయిని వారి అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో రూ.74.82 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. మన్ననూరులో 220/33 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చే

వివాహ వేడుకలో టీవైజేఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు ఎండి అభేద్.

- నూతన వరుడు అబ్దుల్ రహీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా న్యూస్ అక్టోబర్ 14 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

టీవైజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ఎండి అభేద్ ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. వివాహ విందు (డిన్నర్ రిసెప్షన్) కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నూతన వరుడు అబ్దుల్ రహీమ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులు జీవితాంతం ఆనందంగా, అన్యోన్యంగా ఉండాలని, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. వివాహ వేడుక ఘనంగా జరిగినందుకు ఇరు కుటుంబాల సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి మహమూద్, ఎండి ఇమ్రాన్, ఎండి అన్వర్, అబ్దుల్ అబిల్ పాల్గొని నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్ డివిజన్లలో శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజ లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 14 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉప్పల్ మహంకాళి దేవాలయంలో బోపన్ చెరువు కట్ట మైసమ్మ శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లో పురాతన చారిత్రక శ్రీమహంకాళి దేవాలయం లో నిర్వహింబడుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చండీ రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారిని దర్శించికుని ప్రత్యేక పూజ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం

- అనారోగ్యంతో బాధపడుతున్న మణిరత్నం చారికి బీఆర్ఎస్ నేత

- పీజీఆర్ ఆర్థిక సహాయం

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన మల్లోజు యాదయ్య చారి కుమారుడు మణిరత్నం చారి బ్రెయిన్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం చండూరు గ్రామంలో నివాసం ఉంటున్న మణిరత్నం చారి అనారోగ్య సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పీజీఆర్ స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఆపన్నహస్తం అందించడం ద్వారా బాధిత కుటుంబానికి కొంత ఊరట కల్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లోజు నాగార్జున, రో0డి వెంకన్న, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై సతీష్ కుమార్‌కు తీవ్ర గాయాలు

మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు



సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:

నేరేడుచర్ల మండలం రామగిరి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై సతీష్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. విధులకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. గాయపడిన ఎస్సైను 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న డీఎస్పీ రవి ఆస్పత్రికి చేరుకుని ఎస్సైను పరామర్శించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు

పాయకరావుపేటలో ఏడు స్థానాలకు వేర్వేరు రిజర్వేషన్లు.. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాల కేటగిరీల వెల్లడి

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్:

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులతో పాటు ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ల వివరాలు వెల్లడయ్యాయి. ఎంపీపీ పదవిని ఎస్సీ వర్గానికి, జెడ్పీటీసీ స్థానాన్ని జనరల్ మహిళా కేటగిరీకి కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.
ఎంపీటీసీ స్థానాలు రిజర్వేషన్ వివరాలు

- అరట్లకోట జనరల్ మహిళ
- ఈదటం ఎస్సీ మహిళ
- గోపాలపట్నం బీసీ మహిళ
- గుంటపల్లి ఎస్సీ
- కుమారపురం బీసీ
- మంగవరం జనరల్
- మసాహెబుపేట జనరల్ మహిళ
- నామవరం జనరల్
- పి.ఎల్.పురం బీసీ మహిళ
- పి.ఆర్.బి.పురం బీసీ
- పాల్మెన్‌పేట జనరల్ మహిళ
- పాల్తేరు1 జనరల్
- పాల్తేరు2 జనరల్ మహిళ
- పాయకరావుపేట1 బీసీ మహిళ
- పాయకరావుపేట2 జనరల్
- పాయకరావుపేట3 జనరల్
- పాయకరావుపేట4 బీసీ మహిళ
- పాయకరావుపేట5 జనరల్ మహిళ
- పాయకరావుపేట6 బీసీ
- పాయకరావుపేట7 ఎస్సీ
- పెంటకోట జనరల్ మహిళ
- రాజవరం జనరల్
- ఎస్.నర్సాపురం ఎస్సీ మహిళ
- సత్యవరం1 ఎస్సీ
- సత్యవరం2 జనరల్
- శ్రీరాంపురం బీసీ
- వెంకటనగరం జనరల్ మహిళ

తుని మున్సిపాలిటీ ఎన్నికలకు రిజర్వేషన్ల కేటాయింపు

36 వార్డుల అభ్యర్థిత్వానికి కేటగిరీల నిర్ధారణ.. మూడు మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్ల ప్రకటన

తుని, అక్టోబర్ 14 ప్రజా న్యూస్ నెట్వర్క్:
తుని పురపాలక సంఘం ఎన్నికల నేపథ్యంలో మొత్తం 36 వార్డులకు కేటాయించిన రిజర్వేషన్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. వార్డుల వారీగా వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించారు.
తుని పురపాలక సంఘం వార్డుల రిజర్వేషన్లు:
1వ వార్డు బీసీ మహిళ
2వ వార్డు ఎస్సీ జనరల్
3వ వార్డు ఎస్సీ మహిళ
4వ వార్డు ఎస్సీ మహిళ
5వ వార్డు ఎస్సీ జనరల్
6వ వార్డు బీసీ జనరల్
7వ వార్డు బీసీ మహిళ
8వ వార్డు జనరల్ మహిళ
9వ వార్డు ఎస్టీ జనరల్
10వ వార్డు జనరల్ మహిళ
11వ వార్డు బీసీ జనరల్
12వ వార్డు బీసీ మహిళ
13వ వార్డు జనరల్
14వ వార్డు జనరల్ మహిళ
15వ వార్డు బీసీ మహిళ
16వ వార్డు జనరల్
17వ వార్డు బీసీ జనరల్
18వ వార్డు జనరల్ మహిళ
19వ వార్డు జనరల్
20వ వార్డు బీసీ జనరల్
21వ వార్డు జనరల్ మహిళ
22వ వార్డు జనరల్ మహిళ
23వ వార్డు బీసీ జనరల్
24వ వార్డు జనరల్
25వ వార్డు జనరల్ మహిళ
26వ వార్డు బీసీ జనరల్
27వ వార్డు ఎస్సీ మహిళ
28వ వార్డు ఎస్సీ జనరల్
29వ వార్డు జనరల్ మహిళ
30వ వార్డు జనరల్
31వ వార్డు జనరల్
32వ వార్డు జనరల్ మహిళ
33వ వార్డు జనరల్
34వ వార్డు జనరల్ మహిళ
35వ వార్డు బీసీ మహిళ
36వ వార్డు జనరల్
ఇదిలా ఉండగా, తుని నియోజకవర్గ పరిధిలోని తుని, కోటనందూరు, తొండంగి మండలాలకు సంబంధించి జడ్పీటీసీ, ఎంపీపీ పదవుల రిజర్వేషన్లను కూడా అధికారులు ప్రకటించారు.
జడ్పీటీసీ రిజర్వేషన్లు:
తుని మండలం జనరల్
కోటనందూరు మండలం ఎస్సీ
తొండంగి మండలం జనరల్
ఎంపీపీ రిజర్వేషన్లు:
తుని మండలం బీసీ మహిళ
కోటనందూరు మండలం జనరల్ మహిళ
తొండంగి మండలం బీసీ మహిళ
ఈ మేరకు ఆయా వార్డులు, మండలాల పరిధిలో రిజర్వేషన్ల కేటాయింపులను ప్రకటించారు.

సంగారెడ్డి అభివృద్ధికి మరో ముందడుగు

31,11వ వార్డుల్లో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 14: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 31వ, 11వ వార్డుల్లో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. ముఖ్య అతిథి నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌తో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సతీశ్ రెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, తులసిరామ్, శ్రీశైలం, అన్వర్, రామచందర్ గౌడ్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల RMP, PMP, CP వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ ఎం.డి. సుల్తాన్ ఎన్నిక

సంగారెడ్డి మండలం అక్టోబర్ 14: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

తెలంగాణ =వీ, ూవీ, జూ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి. నం. 382/2003) మునిపల్లి మండల అధ్యక్షులుగా డాక్టర్ ఎం.డి. సుల్తాన్ ఎన్నికయ్యారు. సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.డి. గఫార్, కోశాధికారి విట్టల్ రావు, ఆర్గనైజర్లు పాపరాజ్, రాజు గౌడ్ సమక్షంలో నూతన మండల కమిటీని ప్రకటించారు.
మండల గౌరవ అధ్యక్షులుగా సంగమేశ్వర్ పాటిల్, ఉపాధ్యక్షులుగా నర్సింలు, షఫీ కలం, జనరల్ సెక్రటరీగా ఎం.డి. గౌస్, జాయింట్ సెక్రటరీలుగా బిక్షపతి, చదపాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం. నర్సింలు, అఫ్రోజ్, కోశాధికారులుగా సోమశేఖర్, భరత్ గౌడ్, ఈసీ సభ్యులుగా కిజార్, రుక్సానా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడి అరెస్ట్

న్యాయమూర్తి ఆదేశాలతో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 14,
ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:

కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న కేసు నిందితుడిని పాలకీడు పోలీసులు అరెస్ట్ చేశారు. పాత నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన క్రైమ్ నంబర్ 34/2016 కేసులో హనుమయ్యగూడెం గ్రామానికి చెందిన కొమ్ము మల్లికార్జున్ (32) నిందితుడిగా ఉన్నాడు.
బెయిల్‌పై విడుదలైన అనంతరం కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో హుజూర్‌నగర్ కోర్టు అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. పాలకీడు ఎస్ఐ రువ్వ కొటేష్ పర్యవేక్షణలో సిబ్బంది ఎస్కే అజీముద్దీన్, సీహెచ్ నటరాజ్ వారెంట్‌ను అమలు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్టాంప్ పేపర్ల విక్రయాల్లో అక్రమాల ఆరోపణలు

కార్యాలయాల్లో స్టాక్ లేదంటూ వెనక్కి పంపుతున్నారా.. బయట అధిక ధరలకు విక్రయాలపై ఫిర్యాదులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా, అక్టోబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్టాంప్ పేపర్ల విక్రయాలపై వస్తున్న ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో స్టాంప్ పేపర్ల కోసం వచ్చే ప్రజలకు స్టాక్ లేదని చెబుతూ వెనక్కి పంపుతున్నారని, బయట మాత్రం అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. రూ.20 విలువైన స్టాంప్ పేపర్‌ను రూ.40కు, రూ.50 పేపర్‌ను రూ.80కు, రూ.100 పేపర్‌ను రూ.150కు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం స్టాంప్ వెండర్లకు ఐదు శాతం కమీషన్ అందిస్తున్నప్పటికీ అదనపు వసూళ్లు ఎందుకు జరుగుతున్నాయనే అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి. ప్రజలకు అవసరమైన స్టాంప్ పేపర్లు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అందుబాటులో ఉండేలా నిరంతర స్టాక్ నిర్వహించాలి. స్టాక్ లేదనే సమాధానంతో ప్రజలను వెనక్కి పంపే పరిస్థితికి ముగింపు పలకాలి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విక్రయ ధరలు, స్టాక్ రికార్డులను తనిఖీ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలి. అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. సామాన్య ప్రజలు తమ అవసరాల కోసం అదనపు డబ్బులు



చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీఐ అమలులో సూర్యాపేటకు రాష్ట్రస్థాయి గుర్తింపు

- సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ జిల్లాగా అవార్డు

- కలెక్టర్ తేజస్ పవార్‌కు ఎస్పీ నరసింహ అభినందనలు

సూర్యాపేట జిల్లా, అక్టోబర్ 14, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి:

సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా అవార్డు అందుకుని గుర్తింపు పొందింది. పారదర్శక పాలన, ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచే విధానంలో జిల్లా యంత్రాంగం సాధించిన ఈ గుర్తింపు ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్ తేజస్ పవార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాలపై సమాచారం పొందే అవకాశం కల్పించడంలో సమర్థవంతమైన అమలు కీలకమని ఈ అవార్డు గుర్తుచేస్తోంది. జిల్లా స్థాయిలో పారదర్శకతను మరింత పెంచుతూ ప్రజలకు



మెరుగైన సేవలు అందించేందుకు ఈ గుర్తింపు ప్రోత్సాహకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరదల్లో కూలిన ప్రహరీ గోడలి

- పట్టించుకోని అధికారులు, పాలకులు

-చిలుకూరు మండలనికి ప్రజారోగ్యానికి నిలయమైన ఆస్పత్రికి భద్రత ఏది?

- కూలిన గోడను పట్టించుకోక ఏళ్లు గడుస్తున్నా శూన్యమే

- రక్షణ లేక ఆస్పత్రి ఆవరణలోకి కుక్కలు, పశువుల సంచారం.. తీవ్ర భయాందోళనలో రోగులు







చిలుకూరు అక్టోబర్14(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఆరోగ్య నిలయంగా, ప్రాణాధారంగా నిలుస్తున్న చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి/ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) తీవ్ర అలైక్యతకు గురవుతోంది. 2024లో వచ్చిన భారీ వర్షాలు, వరదల ఉధృతికి ఈ ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ తీవ్రంగా దెబ్బతిని కూలిపోయింది.,

ఏళ్లు గడుస్తున్నా కూలిన ప్రహరీ గోడను పునర్నిర్మించడంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమయ్యారు.

భద్రత కరువైన రోగులకు ఇబ్బందులు

రోజువారీగా వందలాది మంది గర్భవతులు, బాలింతలు, వృద్ధులు మరియు చిన్నారులు వైద్య సేవల కోసం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు.

కానీ, ప్రహరీ గోడ లేకపోవడంతో ఆస్పత్రి ప్రాంగణంలోకి వీధి కుక్కలు, పశువులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. రాత్రి వేళల్లో మరియు అత్యవసర సమయంలో వైద్యం కోసం వచ్చే రోగులకు, ఆస్పత్రి సిబ్బందికి ఏమాత్రం రక్షణ లేకుండా పోయింది.

అధికారుల, పాలకుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

లక్షల రూపాయల నిధులతో వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెబుతున్న పాలకులు, కనీసం ఆస్పత్రికి రక్షణగా ఉండే ప్రహరీ గోడ నిర్మాణాన్ని మర్చిపోవడంపై స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. "వరదలు వచ్చి ప్రహరీ కూలిపోతే ఇప్పటివరకు ఒక్క అధికారి కానీ, ఏ ఒక్క ప్రజాప్రతినిధి కానీ దీని మరమ్మతుల గురించి సమీక్షించకపోవడం విచారకరం" అని స్థానికులు విమర్శిస్తున్నారు.

తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయాలి

ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, వైద్యాధికారులు మరియు స్థానిక పాలకులు స్పందించి, చిలుకూరు పి.హెచ్.సి కూలిన ప్రహరీ గోడ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని, సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు....

డివిజన్ అధ్యక్షురాలిగా నియమితులైన మాధురిని అభినందించిన ఎంపీ ఈటల రాజేందర్

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 14 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :


మేడ్చల్ మల్కాజిగిరి(అర్బన్) జిల్లా, పేట్ బషీరాబాద్ డివిజన్ అధ్యక్షురాలిగా నియమితులైన కలిదిండి మాధురినీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సన్మానించి, అభినందించారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగాన్ని సాధించినప్పటికీ రాజకీయాలపై ఆసక్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి, గత 10 సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.పార్టీ పట్ల ఆమెకున్న అంకితభావం, నిబద్ధతను గుర్తించి అప్పగించిన ఈ బాధ్యతలో మాధురి మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ డి. గిరివర్ధన్ రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీ రాజిరెడ్డి , మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు



, జేకే శేఖర్ యాదవ్ , కొంపల్లి డివిజన్ అధ్యక్షులు పి. సతీష్ సాగర్ , కుత్బుల్లాపూర్ ఎస్ఐఆర్ కన్వీనర్ శివాజీ రాజు, మహిళా మోర్చా నాయకులు ఝాన్సీ , సరితా రావు, దూలపల్లి డివిజన్ అధ్యక్షురాలు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనక మహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు...





విశాఖపట్నం,అక్టోబర్ 14 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.

నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు మూడవ రోజైన నేటి ఉదయం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి శ్రీ ధైర్యలక్ష్మీ అలంకారంలో తులసీదళములు సహస్రనామార్చన పూజ చేయుట జరిగినది. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారు శ్రీ ధైర్యలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నేటి అలంకరణనకు ఉభయదాతలు విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీమతి రాధిక మోహన్. నేటి శ్రీ అమ్మవారి అలంకరణకు అలంకరించిన పట్టు చీరలు లక్కీ షాపింగ్ మాల్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖపట్నం వారు సమర్పించి యున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించి తరించి యున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనరు & కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి కె. శోభారాణి, మరియు వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు. రేపు అనగా తేది.15-10-2026న "శ్రీ సంతానలక్ష్మీ" అలంకారములోగల అమ్మవారికి కలువ పూలతో సహస్రనామార్చన పూజ జరపబడును.

విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల వేలం...



విశాఖపట్నం, అక్టోబర్14 :ప్రజా న్యూస్ నెట్వర్క్ విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం.నాయుడు.

విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల వేలం ప్రక్రియకు అద్భుత స్పందన లభించింది. తొలిరోజు వేలంలో రూ.366.33 కోట్లు ఆదాయం సమకూరింది. రూ.312.48 కోట్ల అంచనాను దాటి భారీగా ఆదాయం రావడం విశేషం. గజం ధర రూ.1.80 లక్షలు దాటింది. ఈ వేలం ప్రక్రియపై ఎన్ ఎల్ ఎం సి,హర్షం వ్యక్తం చేసింది. విశాఖలో ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి.

సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు చీరలు బట్టలు పంపిణీ



కుత్బుల్లాపూర్. అక్టోబర్.14 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

నియోజకవర్గం సాయిబాబా నగర్ 292 డివిజన్ లో మేడ్చల్ జిల్లా ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లూరి యాదగిరి ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు చీరలు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి ,తెలంగాణ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్, గరిగే శేఖర్, కంది శ్రీరాములు, జిల్లా ఓబీసీ మోర్చా సెక్రెటరీ మాసాని రమేష్, కట్ట కుమార్, పద్మ ప్రసాద్, అంగడి మల్లేష్, విజేందర్ రెడ్డి, విగ్నేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

జనసేనలో చేరిన వంగవీటి రాధా..

విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?



మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది.విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది.స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

అల్పాహార పథకం సూపర్ హిట్..

బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!



ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన అల్పాహార పథకం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడమే కాకుండా, వారిలో ఆరోగ్యపరమైన మార్పులు కూడా కనిపిస్తున్నాయని ఓ స్వతంత్ర సర్వే స్పష్టం చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకంపై 'థర్డ్ విజన్ రీసెర్చ్ అండ్ సర్వీసెస్' సంస్థ ఈ సర్వేను నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు హరే కృష్ణ మూమెంట్ (హెచ్‌కేఎం) చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. కొడంగల్‌తో పాటు కోస్గీ, బొంరాసిపేట, దోమ, తాండూరు సహా పది మండలాల్లోని పాఠశాలల్లో 1,153 మంది విద్యార్థులు, 575 మంది తల్లిదండ్రులు, 176 మంది ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఈ నివేదికను రూపొందించారు.

సర్వేలో తేలింది ఇదే..

నివేదిక ప్రకారం, ఈ పథకం ప్రారంభమయ్యాక 60 పాఠశాలల్లో ఏకంగా 1,525 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. పాఠశాలల్లో అందిస్తున్న అల్పాహారాన్ని 99.9 శాతం విద్యార్థులు తింటుండగా, ఆకలితో అలమటించే వారి సంఖ్య 98.3 శాతం మేర తగ్గినట్లు తేలింది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే హాజరు శాతం సగటున 20 నుంచి 22 శాతం పెరిగింది. ఉపాధ్యాయులు సైతం పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. 97.7 శాతం మంది సమయానికి అల్పాహారం అందుతోందని తెలిపారు.

రుచి, నాణ్యతపై సానుకూల స్పందన

విద్యార్థుల్లో 92.7 శాతం మంది నాణ్యత బాగుందని చెప్పగా, 91.3 శాతం మంది రుచి బాగుందని కితాబిచ్చారు. మెనూలో బోండా–చట్నీ, దోశ–చట్నీలకు 95 శాతం పైగా విద్యార్థులు ఓటేశారు. అయితే, ఉప్మా–చట్నీకి కేవలం 75 శాతం మాత్రమే సానుకూల స్పందన లభించింది. మెనూలో వడను కూడా చేర్చాలని 29.2 శాతం మంది విద్యార్థులు కోరారు. నాణ్యతను మరింత మెరుగుపరచాలని కొందరు ఉపాధ్యాయులు సూచించారు. కొడంగల్‌లో విజయవంతమైన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబరు 9న అన్ని కిచెన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉదయం పూట ఆకలితో తరగతులకు వచ్చే అవస్థను తప్పించి, చదువుపై ఏకాగ్రత పెంచే ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ..

రాంచందర్‌రావుకే మొగ్గు?



తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలువురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది.ఈ రెండు స్థానాలకు సంబంధించి ఆశావహుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు బీజేపీ రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలను స్వీకరించాయి. ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయకత్వానికి అందజేయనున్నాయి.మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ–ఖమ్మం–వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం.మరోవైపు నల్గొండ–ఖమ్మం–వరంగల్ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం కోసం పీఆర్‌టీయూ నేత భిక్షంగౌడ్, పుల్లారావు యాదవ్, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పోటీ పడుతున్నారు.రాష్ట్ర నాయకత్వం కమిటీల నివేదికలను పరిశీలించి, ప్రతి స్థానానికి ముగ్గురి పేర్లతో ఒక జాబితాను సిద్ధం చేసి జాతీయ నాయకత్వానికి పంపనుంది. దసరా పండుగ తర్వాత తుది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ వ్యూహం ప్రకారం, ఒక స్థానాన్ని ఓపెన్ కేటగిరీకి, మరొకటి బీసీ వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 2027లో ఎన్నికలు జరగనున్నాయి.

దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు..

7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం



బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీదేవి వెల్లడించారు.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక తేదీల్లో ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. అక్టోబరు 9, 10, 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయాణంలో అక్టోబరు 25, 26 తేదీల్లో ఈ పెరిగిన ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, సాధారణ రోజుల్లో నడిచే బస్సుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అన్ని బస్సుల్లో యథావిధిగా కొనసాగుతుంది.ఈ 7 వేల ప్రత్యేక బస్సుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్‌కు 3,533 బస్సులు కేటాయించారు. హైదరాబాద్ జోన్‌కు 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు 1,312 బస్సులు నడుస్తాయి. వీటితో పాటు నల్గొండకు 815, మహబూబ్‌నగర్‌కు 645, రంగారెడ్డి రీజియన్‌కు 440, మెదక్‌కు 255 బస్సులు ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి అక్టోబరు 16న 1,354, 17న 1,211 బస్సులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు బయలుదేరనున్నాయి.ప్రయాణికుల కోసం హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి వంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పందిళ్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్ల వంటి సౌకర్యాలను కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణికులు ముందుగానే టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

దేశం మొత్తం జంతర్ మంతర్‌గా మారుతుంది

: కేంద్ర ప్రభుత్వంపై ప్రకాశ్ రాజ్ ఫైర్



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలపై ఆంక్షలు విధించడం, కాక్రోచ్ జనతా పార్టీ నేతలను అరెస్ట్ చేయడంపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన ఎక్స్ వేదికగా విడుదల చేసిన ఒక వీడియోలో, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిరసన ప్రదేశాన్ని మార్చగలరేమో కానీ, ప్రజల గొంతును నొక్కలేరని ఆయన హెచ్చరించారు.జాతీయ జెండాతో జంతర్ మంతర్‌లోకి ప్రవేశించిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలను పోలీసులు అరెస్టు చేసి, ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన సంగతి తెలిసిందే. ఈ చర్యను ప్రకాశ్ రాజ్ తీవ్రంగా ఖండించారు. "మీరు నిరసన స్థలాన్ని మార్చగలరు, నిరసనను ఆపగలరు. కానీ ఈ దేశ ప్రజల గొంతును అణచివేయలేరు. దేశం మొత్తం జంతర్ మంతర్‌గా మారుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను ప్రజలు సహించరని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు.గతంలో బెంగళూరులో జరిగిన సీజేపీ నిరసనలో తాను కూడా పాల్గొన్న విషయాన్ని ప్రకాశ్ రాజ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మాట్లాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఎలక్టోరల్ రోల్స్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ కొంతకాలంగా ఆందోళనలు చేస్తోంది. ఇందులో భాగంగానే తాజా అరెస్టులు చోటుచేసుకున్నాయి.

ప్రజాబలంపై కాదు..

పోలీసు బలంపై ఆధారపడ్డారు : కన్నబాబు



ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాబలంపై కాకుండా పోలీసుల శక్తిపై ఆధారపడిందని వైసీపీ ఆరోపించింది. వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు.తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కురసాల కన్నబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజాబలం లేకే చంద్రబాబు ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. వైసీపీ తరపున పోటీ చేయాలనుకుంటున్న వారిని బెదిరిస్తున్నారు. పాత కేసులు తిరగదోడి, బైండోవర్ల పేరుతో ఉదయం నుంచి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టి వేధిస్తున్నారు. కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో కావాలనే జాప్యం చేస్తున్నారు" అని ఆరోపించారు. క్వాంటం కంప్యూటింగ్ గురించి మాట్లాడే ప్రభుత్వం, క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక యాప్‌ను సరిగా నడపలేకపోతోందా అని ఆయన ప్రశ్నించారు. 24 గంటల్లో మాన్యువల్‌గా సర్టిఫికెట్లు అందించాలని డిమాండ్ చేశారు.పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా వెబ్‌కాస్టింగ్ చేయాలని, సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కన్నబాబు డిమాండ్ చేశారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల కేటాయింపులోనూ అవకతవకలు జరిగాయని, ఇవి ప్రజల సౌలభ్యం కోసం కాకుండా అధికార పార్టీకి అనుకూలంగా జరిగాయని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, జగన్ నాయకత్వంలో ప్రతి వార్డులోనూ పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దంటూ సీఎంపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు

: గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్



తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు సాగునీరు అందకుండా అడ్డుకునేందుకు కొందరు అధికారులు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నల్గొండలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈమేరకు ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్లన్నీ పాలమూరుకే కేటాయించాలని, డిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వొద్దని కొందరు వాదించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "డిండికి నీళ్లు కేటాయించవద్దని అనడం ఏంటి? నల్గొండకు నీళ్లు ఎలా ఇస్తారని సీఎంపై అధికారులు ఒత్తిడి తేవడం ఏంటి?" అని సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గకూడదని, ప్రాంతాల మధ్య వివక్ష చూపకుండా పాలకులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం నల్గొండ జిల్లాలో కేవలం 7 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని గుత్తా గుర్తుచేశారు. మరోవైపు, పాలమూరు ప్రాంతంలో 25 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు ప్రారంభించినప్పటికీ, వాటికి నీటి వనరులపై స్పష్టత లేదని అన్నారు. ఈ వివాదానికి ముగింపు పలికేందుకు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు.

తీహార్ జైలుకు వెళ్లిన సీజేపీ నేతలకు బాసటగా రాహుల్ గాంధీ



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్‌రోచ్ జనతా పార్టీ (జజ్రో) నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి అరెస్టయి, శాంతి ఒప్పందం (పీస్ బాండ్)పై సంతకం చేసి విడుదలైన వీరు... ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినందున కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు అరెస్టయిన అజింక్యా షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు.ఈ అరెస్టులపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "జంతర్ మంతర్ భారత ప్రజలది. దానిని మేం తిరిగి స్వాధీనం చేసుకుంటాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి.. అందరిదీ ఒకే లక్ష్యం. అదే పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అని పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు అరవింద్ కేజ్రీవాల్, ఎంకే స్టాలిన్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య థాకరే వంటి పలువురు విపక్ష నేతలు కూడా ఈ అరెస్టులను ఖండించారు. తమకు మద్దతు ప్రకటించినందుకు రాహుల్ గాంధీకి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు.

ప్రేమ, పెళ్లిల్ల విషయంలో యువతకు ఒవైసీ కీలక సూచనలు

– అమ్మాయి నచ్చితే పెళ్లి చేసుకున్నాకే 'ఐ లవ్ యూ' చెప్పాలని సలహా
– పెళ్లి తర్వాతే జీవితంలో స్థిరపడతారని, ముందు కాదని వ్యాఖ్య
– పెళ్లికాని వాళ్లతోనే సమస్యలంటూ విమర్శలు



ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రేమ, పెళ్లి విషయంలో యువతకు ఆసక్తికరమైన సూచనలు చేశారు. ప్రేమ భావనలు వ్యక్తం చేసే కంటే ముందు పెళ్లికి ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. యువతకు ఎవరైనా అమ్మాయి నచ్చితే, ముందుగా పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని, ఆ తర్వాతే ఆమెకు 'ఐ లవ్ యూ' చెప్పాలని సూచించారు. ఓ సభలో యువతను ఉద్దేశించి ఒవైసీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జీవితంలో పూర్తిగా స్థిరపడ్డాకే పెళ్లి చేసుకుంటామని చెప్పే యువత తీరును ఆయన తప్పుబట్టారు. "సెటిల్ అయ్యాక పెళ్లి చేసుకోవడం కాదు, పెళ్లి చేసుకుంటేనే జీవితంలో సెటిల్ అవుతారు" అని ఆయన స్పష్టం చేశారు. తన నెరిసిన గడ్డాన్ని చూపిస్తూ, "నా గడ్డం తెల్లబడింది, నేను ఇప్పటికీ పూర్తిగా సెటిల్ అవ్వలేదు. పెళ్లి చేసుకుంటే జీవితంలోని మిగతా అంశాలన్నీ అవే సర్దుకుంటాయి" అని సరదాగా వ్యాఖ్యానించడంతో సభలో నవ్వులు పూశాయి.పెళ్లి చేసుకోని వారు చుట్టుపక్కల వారికి సమస్యలు సృష్టిస్తారని, ఇంట్లో ఎవరూ లేనివారే అందరినీ ఇబ్బంది పెడతారని ఆయన వ్యాఖ్యానించారు. పెళ్లి చేసుకోవడం ద్వారా జీవితంలో స్థిరపడటం చాలా ముఖ్యమని ఆయన నొక్కిచెప్పారు.